# అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి

**• ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి • అడ్డాకులలో బీఆర్‌ఎస్‌లో చేరికలు**



మూసాపేట : అడ్డాకులలో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల)/కొత్తకోట, నవంబర్ 8 : పదేళ్లలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేసి ఆశీర్వదించాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 60 మంది యువకులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కుండువా కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సార్లు తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు నావంతు కృషిగా ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు గుర్తు చేశారు. జరిగిన అభివృద్ధిని, పొందిన సంక్షేమ పథకాలను గుర్తు పెట్టుకొని నిజాయితీతో బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. మాయ మాటలు చేప్పే వారిని నమ్మి మోసపోవద్దు అని సూచించారు. పార్టీలో చేరిన వారిలో కావలి చిన్న, జానకిరాములు, పుట్ట రాంబాబు, మోహన్‌దాస్, శ్రీనివాసులు, శివ, ఆశోక్‌తో పాటు మరో 55 మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అలాగే ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సందర్భంగా తమ మద్దతూ మీకే అంటూ మండలంలోని వర్నె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యురాలు శాంతమ్మ, రాజేశ్వర్‌రెడ్డి, రాములు, నాగన్న, ఉప్పరి దస్తగిరి, శేఖర్, గొల్లకృష్ణ, తెలుగు హనుమంతు, శ్రీశైలం తోపాటు పలువురు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఆల పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా పోన్నకల్ గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన వెంకటేశ్, కురుమూర్తి, మల్లేశ్‌లతోపాటు పలువురు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి నాయీబ్రాహ్మణ సంఘం నేతలు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీకి చెందిన నాయీబ్రాహ్మణ సంఘం నేతలు బీఆర్‌ఎస్‌లోకి చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రాష్ట్రం చీకట్లో మగ్గుతుందని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ రైతులకు పునర్జీవనం కల్పించారన్నారు. పార్టీలో చేరిన వారు శ్రీరాములు, రామస్వామి, వెంకటేశ్, కృష్ణయ్య, నాగరాజు, రాంచంద్రయ్య, శాంతయ్య, వెంకటయ్య చేరారు.

కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల చైర్‌పర్సన్ రజినీ సాయిచంద్, జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, శ్రీనివాసురెడ్డి, కేబీఆర్‌గౌడ్, ఎల్లాగౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి, చంద్రమోహన్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, మహేష్‌యాదవ్, బాలరాజు, అనురాధ, శ్రీనివాసులు, శ్రీనివాస్‌గౌడ్, రమేశ్, జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, నాగన్నసాగర్, అయ్యన్న, గనీ, కొండారెడ్డి, తిరుపతయ్య, రవీందర్‌రెడ్డి, శ్రీను, వాసురెడ్డి పాల్గొన్నారు.

## ఒక్క నామినేషన్ దాఖలు

దేవరకద్ర, నవంబర్ 8 : దేవరకద్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బుధవారం ఒక్క నామినేషన్ దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి నటరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ గ్రామానికి చెందిన జి మధుసూదన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. దీంతో నియోజకవర్గంలో ఇప్పటి వరకు మొత్తం 4 నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే ఆల నామినేషన్

దేవరకద్ర, నవంబర్ 8 : దేవరకద్ర నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం నామినేషన్ వేస్తున్నాట్లు ఎంపీపీ రమాదేవి, పార్టీ మండలాధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మండల కేంద్రంలోని మహాలక్ష్మి పెట్రోల్ బంక్ నుంచి కార్యకర్తతో కలిసి ర్యాలీగా ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం వరకు వచ్చి నామినేషన్ వేస్తారని పేర్కొన్నారు. అనంతరం నేరుగా శ్రీనివాస గార్డెన్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నారు. కావున మండలంలోని కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

దేవరకద్ర, నవంబర్ 8 : మండలంలోని రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకద్ర సహకార సంఘం కార్యదర్శి శ్రీనివాసులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో, మండలంలోని డోకూర్‌లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయా గ్రామాల రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## విద్యార్థినులు కరాటే నేర్చుకోవాలి

మదనాపురం, నవంబర్ 8 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రాణి లక్ష్మిబాయి ఆత్మరక్షణ కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం, కొన్నూరు, గోపన్‌పేట పాఠశాలలో హెచ్‌ఎంల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌వో రేణుక మాట్లాడుతూ విద్యార్థినుల ఆత్మరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా కరాటే విద్యను నేర్పిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో షాతో ఖాన్‌కరాటే అకాడమీ క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ, కరాటే మాస్టర్ శివ రాజ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

భూత్పూర్, నవంబర్ 8 : పరిధిలోని అమిస్తాపూర్ గ్రామ శివారులోని సాక్షి గణపతి ఆలయ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భూత్పూర్‌లోని 4వ వార్డుకు చెందిన అహ్మద్(30) మృతి చెందాడు. బుధవారం మృతుడు మహబూబ్‌నగర్ నుంచి భూత్పూర్‌కు బైక్‌పై వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన అహ్మద్‌ను చికిత్స నిమిత్తం జిల్లాసుపత్రికి తరలిస్తుండగా మార్గ మద్యలోనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# ఊరూరా బీఆర్‌ఎస్ ప్రచార హోరు



దేవరకద్ర రూరల్ : కౌకుంట్ల మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న ఆల మంజుల

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), నవంబర్ 8 : కారు గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల, జెడ్పీటీసీ అన్నపూర్ణతో కలిసి కౌకుంట్ల మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆరాధ్యదైవం చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుజాత, సర్పంచులు కృష్ణవేణి, వైదేహి, శివరాజు, శ్రీనివాసరావు, ఎంపీటీసీ కిష్టన్న, శివకుమార్ పాల్గొన్నారు.

### వృద్ధులంతా సీఎం కేసీఆర్ వెంటే

భూత్పూర్, నవంబర్ 8 : వృద్ధులంతా సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారని మండల పరిషత్ అధ్యక్షుడు కదిరె శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చౌలతండా, భట్టుపల్లి, వెల్కిచర్ల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలోని ఎక్కడాలాని విధంగా ఆసరా పింఛన్‌ను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల పింఛన్లు భారీగా ఇస్తూ రానున్న కాలంలో కూడా బారీగా పెంచుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనునాయక్, ముడా డైరెక్టర్ సాయిలు, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, నాయకులు గోప్లాపూర్ సత్యనారాయణ, మురళీధర్ గౌడ్ రాముురాథోడ్ పాల్గొన్నారు.

### మదనాపురంలో..

మదనాపురం, నవంబర్ 8 : మదనాపురం మండలంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతున్నదని దేవరకద్ర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి అన్నారు. బుధవారం మండలంలోని నర్సింగాపురంలో మండల నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలోని ప్రతి పథకాన్ని ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహిళా మండలాధ్యక్షురాలు అనురాధ, మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షురాలు అర్చన, తిర్మలాయపల్లి సర్పంచ్ శారద, నాయకులు లక్ష్మణ్‌రావు, అశోక్ పాల్గొన్నారు.

### మూసాపేటలో..

మూసాపేట, నవంబర్ 8 : అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించి అభివృద్ధి, సంక్షేమానికి మద్దతు పలుకుదామని బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. బుధవారం మండలంలోని చక్రాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేసి అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.



భూత్పూర్ : చౌలతండాలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి



మదనాపురం : నర్సింగాపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు



మూసాపేట : చక్రాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

## చెక్‌పోస్టు వద్ద ఎస్పీ తనిఖీ

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 8 : మండలంలోని శాఖాపూర్ గ్రామ శివారులో ఉన్న ఎల్‌అండ్‌టీ టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును బుధవారం ఎస్పీ హర్షవర్ధన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ టోల్‌గేట్ వద్ద చెక్‌పోస్ట్ నిరంతరం కొనసాగాలని సూచించారు. రోజు వారీ విధులు ఏవరూ నిర్వహిస్తున్నారు. ఎంత మంది ఉంటున్నారు. తనిఖీలు చేస్తున్నారా.. లేదా అని ఆరా తీశారు. వాహనాలను ప్రతిరోజు తనిఖీ చేయాలని ఆదేశించారు. అనుమతికి మించి డబ్బులు తరలిస్తే సీజ్ చేయాలని ఆదేశించారు. ఎస్పీ వెంట అడ్డాకుల ఎస్సై మాధవరెడ్డి ఉన్నారు.



అడ్డాకుల చెక్‌పోస్టు వద్ద పరిశీలిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్

## కొత్తకోటకు తరలిన మైనార్టీలు

భూత్పూర్, నవంబర్ 8 : కొత్తకోటలోని శివ గార్డెన్స్‌లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఏర్పాటు చేసిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మండలం నుంచి భారీగా తరలివెళ్లారు. బుధవారం మున్సిపాలిటీతో పాటు మండలంలోని వెల్కిచర్ల, కరివెన, అన్నాసాగర్, మద్దిగట్ల గ్రామాల నుంచి మైనార్టీలు బారీ సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో కోఆప్షన్లు ఖాజ, అజీజ్, జాకీర్, మైనార్టీ నాయకులు అహ్మద్, ఇబ్రహీం, యాసీన్, గౌస్, ఖాసీం, బాలెమియ్యా, సాబేర్, షాకీర్ పాల్గొన్నారు.